THE ANDHRA PATRIKA MADRAS
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 75 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 16-6-1951 వెల 1 అణా.

'మార్చి 20 నుంచీ నూనె అమ్మకం సొమ్ము చెల్లించేవరకూ సంప్రతింపులు జరగవు'

ధాన్యంసప్లయిబిల్లుశాసనంకాగానే అమెరికానుంచిఎగుమతులుప్రారంభం

ఫిలడల్ఫియానుంచిమొదటినౌకప్రయాణానికిసన్నాహం

న్యూయార్కు, జూన్ 15:- భారతదేశానికి 20 లక్షల టన్నుల ఆహారధాన్యం సప్లయి బిల్లుపై ప్రెసిడెంటు ట్రూమన్ నేడు సంతకంచేస్తారని అనుకొంటున్నారు బిల్లుపై సంతకంజరిగిన వెంటనే భారతదేశానికి ధాన్యం రవాణా ప్రారంభమవుతుందని యిక్కడి భారతవర్గాలవారంటున్నారు భారతదేశానికి మొదట రవాణా అయ్యే దాదాపు 10 లక్షల టన్నుల ధాన్యాన్ని భారతదేశ ప్రతినిధికి అప్పజెప్పే ఉత్సవం వచ్చే మంగళవారం ఫిలడల్ఫియాలో జరుగుతుంది

భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ ధాన్యాన్ని ఫిలడల్ఫియా రేవులో భారతదేశ పక్షాన స్వీకరిస్తుంది అమెరికా కైదేశకళాఖాళవారు యేర్పాటు చేసిన స్టాల్ కాచిలో శ్రీమతి విజయలక్ష్మి ఫిలడల్ఫియా వెళ్లుతుంది శ్రీ ఎస్ కే కృపలానీ మున్నగు భారతసప్లయి రాయబారవర్గ ఉన్నతాధికారులు కూడా ఫిలడల్ఫియా వెళ్తారు

న్యూయార్కునుండి కౌన్సిల్ జనరల్ బహదూర్ సింగు మున్నగు వారితో కూడిన మరియొక బృందంకూడ ఈ ఉత్సవంలో పాల్గొనడానికి ఫిలడల్ఫియా వెళ్లుతుంది ఈ ఉత్సవ సందర్భాన జరిగేవిందులో భారతదేశం [illegible] హోరడర్సన్, ఆర్థిక సహకారశాఖ ఉన్నతాధికారులు, ఫిలడల్ఫియా మేయరు, ప్రముఖ కాంగ్రెస్ సభ్యులు పాల్గొంటారు ఈ విందైన తరువాత అందరూ ఫిలడల్ఫియా హార్బరుకు వెళ్లుతారు అక్కడ లాయిహాండ్స్ షిప్ ధాన్యాన్ని లాంఛనంగా భారత రాయబారికి అప్పజెప్పుతారు ఈ సందర్భాన ఆయన చిన్న ఉపన్యాసంచేస్తూ భారతదేశం దుదల అమెరికా సుహృద్భావానికి ఈ ధాన్యం చిహ్నమనే విషయాన్ని జ్ఞాపకపెట్టుతారని అనుకొంటున్నారు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సమాధానంగా బాలుగుమాటలు అప్పుతూ అమెరికా ప్రభుత్వానికి భారతదేశ కృతజ్ఞతను అందజేస్తారు

ఈసంవత్సరం 10 లక్షల టన్నుల రవాణా

న్యూఢిల్లీ, జూన్ 14: భారత దేశానికి అమెరికా పంప నిశ్చయించిన 20 లక్షల టన్నుల ధాన్యములో 10 లక్షల టన్నులు ఈసంవత్సరం భారతదేశానికి అందుతవని యిప్పుడు తెలుస్తున్నది తక్కిన ధాన్యం వచ్చే సంవత్సరం మార్చి అంతింలోపుగా అందుతవి ప్రెసిడెంటుట్రూమను ఆహార సహాయబిల్లుపై సంతకంచేసిన రెండు వారాలలోపుగా ధాన్యం రవాణా ప్రారంభమవుతుంది అమెరికన్ రిజర్వ్ నౌకాదళంవారు విడుదల చేసిన దాదాపు 40 నౌకలలో ఈ ధాన్యం రవాణా అవుతుంది అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన బిల్లు ననుసరించి వచ్చే 10 లక్షల టన్నులుగాక భారతదేశం అమెరికాలో కొన్న 17 లక్షల టన్నులలో 11 లక్షల 80 వేల టన్నులు ఈసంవత్సరాంతంలోపుగా భారతదేశం చేరుతవి ఇంతవరకు భారత ప్రభుత్వానికి 6,55,000 టన్నులు అందినవి తక్కినవి రాబోవు ఆరుమాసాలలో అందుతవి ఈ 10 లక్షల టన్నులతో సహా ఈసంవత్సరం భారతదేశానికి రవాణాచేయబడిన ఆహారధాన్యాలు 56 లక్షల టన్నులు దీనిలో యింతవరకు 17 72 500 టన్నులు అందినవి రాబోవు ఆరుమాసాలలో పంపుటకు నూనెకి 6 లక్షల టన్నులు వస్తవి భారతదేశంలో నిల్వల పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని తెలుస్తున్నది ఇప్పుడు కేంద్రప్రభుత్వం నిల్వ ఆహారధాన్యాలు 15 లక్షల టన్నులు ఈ ధాన్యం రెండు నెలల 4 రోజుల కొరకుకు సరిపోతుంది 13 మిలియన్ల కొరకు ప్రకారము నెలకు 7 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావలసియున్నది సంవత్సరాంతానికి కొద్దిధాన్యం నిల్వలో వుంటుందని ప్రభుత్వం ఆశిస్తున్నది బియ్యాంస్థితి క్లిష్టంగానే వున్నదని యిక్కడ అంటున్నారు రాష్ట్రాలకు హెచ్చుగా పరవరాచేసే 19 లక్షల టన్నులలో విశేషభాగం గోధుమలు, మైలోగా పురకుటుంది

చైనా మిగులు ధాన్యం ఎగుమతులు

లండన్, జూన్ 13 రెండువందల ఏళ్లలో మొదటిసారి చైనా ధాన్యం మిగుళ్ళను విస్తారంగా ఎగుమతి చేయుచున్నదని సనచైనా వార్తాసంఘము నేడు తెలిపింది భారతదేశానికి 10 లక్షల టన్నులు పరఫరా చేసే సూచనను చైనా చేసిందని, ఇంతవరకు చేసియున్న వాణిజ్య ఒప్పందాల ననుసరించి 5 లక్షల టన్నుల ధాన్యాన్ని పంపుతున్నదని ఈ వార్తాసంఘము తెలిపింది, గత సంవత్సరం కీటోష్ణస్థితి అనుకూలంగా లేకపోయినప్పటికి రయితులు కృషిపట్ల పుష్కలంగా ధాన్యం పండించారని, చైనా స్వయంపోషక మగుట మాత్రమే గాక మిగుళం దేశమై ఇతర దేశాలకు విస్తారంగా ధాన్యం సప్లయి చేస్తున్నదని ఈ వార్తాసంఘం తెలిపింది

కెనడా గోధుమలధర పెంపకం

బుషెల్ 1 కి 6 సెంట్లు

అట్టోవా, జూన్ 14: బుషెల్ ఒకటికి 6 సెంట్ల చొప్పున కెనడా తన గోధుమ ధాన్యం ధరలను పెంచింది

ఈ ధర పెరుగుదల కెనడాలో వెంటనే అమలులోకి వస్తుంది విదేశాలపట్ల ఆగస్టు నుంచి అమలు జరపబడుతుంది

గోధుమధాన్యానికి అంతర్జాతీయంగా నిర్ణయింపబడిన ధరలమీదనే ఈ 6 సెంట్ల పెంపకమూ అని కెనడా వాణిజ్యమంత్రి హార్ట్ మెంటులో ప్రకటించాడు

ఇండియాకు గోధుమలు పంపడానికి ఆస్ట్రేలియా నిర్ణయం

కాన్బెరా, జూన్ 15: ఆస్ట్రేలియా ఇండియాకు 42 00,000 ఆస్ట్రేలియన్ పౌండ్ల విలువగల గోధుమలు పంపుతుందని విదేశాంగమంత్రి శిఫర్డ్ కేసీ నేడు ప్రకటించాడు.

అమెరికానుంచి మరి 7 నౌకలు

వాషింగ్టన్, జూన్ 15: దాదాపు 70 వేల టన్నుల ఆహారధాన్యంతో మరి 7 నౌకలు భారతదేశపు రేవులకు నిన్నటిదినం బయలు దేరాయి.

బ్రిటిష్ ప్రతినిధులకు పర్షియా ప్రభుత్వ శ్రీముఖం

టెహరాన్ సంప్రతింపుల్లో విషమపరిస్థితి

టెహరాన్, జూన్ 14 మార్చి 20 వ తేదీకి తరువాతజరిగిన నూనెఅమ్మకాల సొమ్ములో ముప్పాతిక భాగాన్ని చెల్లించేవరకూ సంప్రదింపులు జరగవని, పర్షియాప్రభుత్వం బ్రిటిష్ నూనెప్రతినిధి వర్గానికి నేటిరాత్రి శ్రీముఖం అందజేసింది అంగ్లో ఇరానియన్ కంపెనీ ఆస్తులను జాతీయంచేస్తున్న శాసనాన్ని పర్షియాపార్లమెంటు మార్చి 20 వ తేదీనే ఆమోదించినది

పర్షియా ప్రభుత్వ ప్రతినిధులతో ఆర్థిక మంత్రి కరీస్తే పాయకత్వాన నూనె కంపెనీ ప్రతినిధులను నేడు కలుసుకున్నప్పుడు ఈ మరకు విధింపబడినది సంప్రదింపులు ప్రారంభం కావాలంటే, ముందుగా నూనె అమ్మకాల సొమ్ముకంటే ఖర్చులు మినహాయించి, మిగతా మొత్తంలోను నాలుగోవంతును కంపెనీ పరిహారాల నిమిత్తం ఒక బ్యాంకులో ఉంచవలెనని, మిగిలిన దానిని పర్షియా ప్రభుత్వానికి అప్పగించవలెనని బ్రిటిష్ ప్రతినిధులకు ఆదేశించ వలెనని పర్షియా ప్రతినిధి వర్గం స్పష్ట పరచినది

ఆదివారం లోపల కాయ ఈ సూచనకు జవాబివ్వలేదని బ్రిటిష్ ప్రతినిధులు తెలియజేశారు.

పర్షియాలో నూనె సమస్యపై జరుగుతున్న ప్రచారం వల్ల నూనెని ప్రాంతంలో దొర్లే వ్యాధులు నెలరేగ వచ్చునని బ్రిటిష్ రాయబారి మిస్టర్ నిన్న చేసిన హెచ్చరికకు టెహరాన్ రేడియో ఈ వేళ ఆక్షేపణ ప్రకటించినది

ఆపర్షియా ప్రజలకు ఎట్లా పనుచుకోవాలో తెలుసు అంతేకాదు నూనెగని ప్రాంతంలో పరిస్థితులను పర్షియన్ పైన్యం అదుపులో ఉంచుతున్నది బ్రిటిష్ ప్రభుత్వం తన పౌరులు ప్రాణాలను కాపాడటానికి సిద్ధపడి ఉన్నదని బ్రిటిష్ రాయబారి చేసిన ప్రకటన, పట్టియన్ సీందుశాఖలో ఉన్న బ్రిటిష్ యుద్ధ నౌకలు, 'సదా వాని కి విరుద్ధంగానే ఉన్నదని చెప్పక తప్పదు" అని టెహరాన్ రేడియో ఉద్ఘాటించినది

అమెరికన్ రాయబారితో బ్రిటిష్ ప్రతినిధి సమాలోచన

బ్రిటిష్ ప్రతినిధి వర్గ నాయకుడు జాన్సన్ నేడు అమెరికన్ రాయబారి డాగ్లాస్‌తో కొంచం సేపు సంప్రదించాడు ఈ వ్యవహారంలో ఓర్పునూ, నిగ్రహాన్నీ ప్రదర్శించవలెనని, సంప్రదింపులు కొంతం జరిగే అవకాశంమీద ప్రపంచ శాంతిగా ఆధారపడి ఉన్నదనీ డాగ్లాస్ హెచ్చరించినట్లు ఒక అమెరికన్ వర్గం వెల్లడించినది

అబదాన్ శుద్ధాగారందగ్గర పెట్రోలును నింపుకునే నౌకల అధికారులంతా, నూనె జాతీయకరణ కానవపు నిబంధనలను అంగీకరిస్తూ రసీదులను వ్రాసి ఇవ్వవలెనని పర్షియా ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసినది నూనె దినుసుతీరాదులంతా పరాపరి తిమింగిలాలవలె హరించదలచెనని పర్షియా నూనె నిర్వహణ బోర్డు అధికారులు నేడు ప్రకటించారు

సెలవోలాలకింద తలమీద జరిగే హత్యా ప్రయత్నాలనుంచి ఆత్మరక్షణ చేసుకునే నిమిత్తం పార్లమెంటు భవనాల్లో ఆశ్రయం తీసుకున్న ప్రధాని మొసాదిక్ నేడు తిరిగి స్వగృహానికి విచ్చేశారు. నూనె జాతీయకరణానికి పంపల్చించుకున్న తనను హత్యచేయాలని పర్షియా శ్రేష్ఠులు ప్రయత్నిస్తున్నారనీ, జాతీయకరణం పూర్తి అయేవరకూ తాను ఇంటికి వెళ్లనని, అప్పుడాయన ప్రకటించారు

నూనె సంప్రదింపులు కనీసం ఆదివారం వరకూ పొయినా పడినట్లే

బ్రిటిష్ మంత్రి ఆక్షేపణ

లండన్, జూన్ 14 అంగ్లో ఇరానియన్ కంపెనీ పర్షియా ప్రభుత్వం విధించిన షరతులను నిరసిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం తన ఆక్షేపణను తెలుపుతుందని బ్రిటిష్ విదేశాంగమంత్రి హరిజన్ నేడు కామన్స్ సభలో ప్రకటించారు

పర్షియా అధికారులు అంగ్లో ఇరానియన్ కంపెనీకి ఈ కింది కోరికలు కోరినట్లు హరిజన్ వెల్లడించాడు (1) సంస్థ ఏర్పాట్లను వివరించే పత్రాలను స్వాధీనం చేయవలెను (2) మార్చి 20-వ తేదీనుంచి జరిపిన నూనె అమ్మకపత్రపట్టులను సమర్పించ వలెను (3) ఆ అమ్మకాల సొమ్ములో ముప్పాతికవంతును చెల్లించ వలెను!

టెహరాన్ సంప్రదింపుల ఫలితాలకోసం చేచి ఉండకుండానే పర్షియన్ ప్రతినిధులు ఈ విధంగా కోరటం అసమంజసమని హరిజన్ అన్నారు అసత్య ప్రచారాలు జరుగుతున్నప్పుడు కంపెనీ సంప్రదింపుల జరపటం అసాధ్యమని పర్షియాలు హెచ్చరించారని కన్సర్వేటివ్ ప్రముఖుడు ఈడెన్ సూచించగా హరిజన్ అంగీకరించారు

పోలోనీ వాక్యం ఆయిల్ కంపెనీ (అమెరికా) డైరెక్టర్ చార్లెస్ హార్డింగ్ నేడు పిట్స్‌బర్గ్‌లో ఒక ప్రకటనచేస్తూ పర్షియా నూనె జాతీయకరణం ఒప్పందాలను ఉల్లంఘించటమేనని అన్నారు పర్షియన్ నూనె తిమిరు అందకపోతే పశ్చిమ రాజ్యాలకు పరిస్థితులు ఎదురుతిరగవలసి ఆయన అన్నారు

మొసాదిక్‌తో గ్రేడీ సమావేశం

టెహరాన్, జూన్ 14 అమెరికన్ రాయబారి డాగ్లాస్ గ్రేడీ నేడు ప్రధాని మొసాదిక్‌ని అత్యవసరంగా కలుసుకుని టెహరాన్ నూనె సంప్రదింపులు భగ్నమయితే నూనెని ప్రాంతంలో జాతి కలహాలు బయలుదేరే వచ్చునని సూచించారు కాని మొసాదిక్ అట్లా వస్తున్న వార్తలను నమ్మవలసరంలేదనీ, సంప్రదింపులు భగ్నంఅయే సూచనలు లేవనీ అన్నారు

మదరాసు, బొంబాయి రాష్ట్రాలలో పొగాకుపంట పెరుగుదల

న్యూఢిల్లీ జూన్ 14 1949 - 50 జాతీకన్న ఇప్పుడు పొగాకు పంటక్రిందవున్న భూమి 6 2/5% కాకా అధికం అయినట్లు కేంద్ర ఆహారశాఖ శాఖాపు స్టాటిస్టిక్స్ డైరెక్టరేటువారు ప్రకటించారు

1949 50 లో పొగాకు సాగుబడి క్రిందవున్న భూమి 754000 ఎకరాలు ఇప్పుడు అది 802000 ఎకరాల కాకా పెరిగింది అంటే ఒక్క ఏడాదిలో 48 వేల ఎకరాలు అదనంగా పొగాకు సాగుబడి క్రిందకు వచ్చింది

ముఖ్యంగా ఈ పెరుగుదల బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో కనిపిస్తున్నది

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

లాహోరు, జూన్ 15: ప్రస్తుతం పాకిస్తాన్‌లో నిర్బంధంలోఉన్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను మాంట్‌గొమరీ నుండి రావల్పిండి సెంట్రల్ జైలుకు పంపినట్లు రావల్పిండి నుండి వచ్చిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది

గఫార్ ఖాన్ ఆరోగ్యం బాగానే ఉన్నదనీ, ఆయన బంధువులు ఆయనను దర్శించడానికి అధికారులు అనుమతి ఇచ్చారనీ వారిలో ఉన్నది.

జపాన్ శాంతిసంధి ముసాయిదా

అమెరికా బ్రిటన్‌లకు సంపూర్ణమైన అంగీకారం

లండన్, జూన్ 14: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్ ఫాస్టర్ డల్స్ లండనులో బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్‌తో జరిపిన సంభాషణల ఫలితంగా అమెరికా తయారు చేసిన జపాన్ శాంతిసంధి ముసాయిదాపై ఈ ఉభయ దేశాలకు సంపూర్ణమైన అంగీకారం కుదిరినట్లు నేటిరాత్రి అధికార రీత్యా ప్రకటన జరిగినది

ఈ ఒడంబడికను ఉభయదేశాల ప్రభుత్వాలు అంతిమంగా ఆమోదించ వలసి ఉన్నదని కూడా ఈ సందర్భంలో విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరణలో ఉన్నది

అమెరికా, బ్రిటన్, రష్యా, చైనాల విదేశాంగ మంత్రులు సమావేశమై జపాన్ శాంతిసంధి ముసాయిదా తయారు చేయాలంటూ సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను ఈఉభయ దేశాలు నిరాకరించినవి

జాన్‌ఫాస్టర్ డల్సు నేటిరాత్రి వీరు కంలో ఇక్కడినుండి అమెరికాకు బయలుదేరారు శాంతిసంధి ముసాయిదాపై బ్రిటన్‌లో అంగీకారం కుదిరినట్లు ఆయన చెప్పారు అమెరికా ఏదైనా ప్రభుత్వాన్ని గుర్తిస్తుందని ప్రశ్నించగా "ఈ విషయంలో కొలంబో తీరాలలో ఒక ప్రకటన జరుగుతుం" దని ఆయన సమాధానం చెప్పారు

బ్యాంకు తగాదాల మధ్యవర్తి సంఘం

బొంబాయి, జూన్ 14: బ్యాంకు సమస్యలకు, యజమానులకు వుండుకున్న తగాదాలను పరిష్కరించటానికిగాను కేంద్రప్రభుత్వమువారు కొమ్ము ఏర్పాటుచేసిన మధ్యవర్తి సంఘాన్ని రద్దుచేయగలదని, ఇప్పట బ్యాంకింగ్ కమిషనర్లవారు భావిస్తున్నారు

పారిశ్రామిక తగాదాల చట్టంలోనే అంశాలకు ఈ సంఘం నిర్మాణంఅనుసరించగానే లేదు గనుక, ప్రభుత్వం దీనిని రద్దుచేయక తప్పదని విరి వాదన

ఇట్లాకాక, ఒక ట్రిబ్యునల్ నియమిస్తే, ఇట్టి చిక్కులు లేమి వుండవని ఈ బ్యాంకుల ప్రతినిధులు ప్రభుత్వంవారికి సూచించడంగూడా జరిగినట్లు తెలుస్తున్నది

'ప్రభుత్వమే పెట్టుబడిదారుగాసిద్ధమైతే ప్రజాస్వామ్యప్రభుత్వం సరిగ్గాసాగదు'

మాజీ కాంగ్రెస్ వాదులు ఏర్పరచే పక్షం లక్ష్యాలు

పాట్నాలో కృపలానీ అధ్యక్షతనుజరిగిన సభావివరాలు

పాట్నా, జూన్ 14 ఆచార్య కృపలానీ గారి అధ్యక్షతను పాట్నాలో సమావేశమైన కాంగ్రెసు ప్రతినిధులు మహాపభ్రయోక్క తాత్కాలిక విషయ నిర్ధారణకమిటీ 8 గంటలసేపు సమావేశం జరిపినదిగాని, యీ కొత్తపార్టీకి ఏమిపేరు పెట్టవలెనో ఇంకా నిర్ణయించలేదు దీనిని ప్రజాకాంగ్రెసు అనిగాని, ప్రజా సమాజ్వాదు కిసాను కాంగ్రెసు అనిగాని పిలువవలెనని అభిప్రాయపడినట్లుగా కృపలానీగారు తెలియజేశారు ఈ రెండు పేర్లలోను "కాంగ్రెసు" అనేమాట చేరియున్నది కనుక ఆంధ్ర, తమిళనాడు, ఒరిస్సా ప్రతినిధులు మాత్రము "కాంగ్రెసు" అనేమాట ఉంటే ప్రజల పొరబాటు పడవచ్చునని ఆక్షేపించారు "కాంగ్రెసు"అంటే "ఆనిలితి" "ఆక్రమం" సూచిస్తుందని అన్నారు రేపు సాయంకాలం 5 గంటలకు కమిటీ సమావేశమై పేరు నిర్ణయిస్తుంది నేటి నిర్ణయ నిర్ణయసభకు ఇండియాప్రభుత్వ రక్షణశాఖ మంత్రి రఫీ అహమ్మదు కిద్వాయి గారు కూడా హాజరైనారు ఆయన మాట్లాడుతూ పన్నుసీంచలేదు 250 మంది ప్రతినిధులు యీ నిర్ణయ కమిటీ సభకు వచ్చారు ఆచార్య కృపలానీ గారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు ప్రభుత్వ పక్షమునకు ప్రతిపక్షం ఉంటేనేగాని ప్రజాస్వామ్య ప్రభుత్వం సవ్యంగా సాగదు మనము ఏర్పాటు చేయబోవు ప్రతిపక్ష పక్షము స్నేహభావంతోనే ప్రభుత్వమును విమర్శించుచుండగలదు

1920 సం॥లో విదేశీయ ప్రభుత్వమును ఎదిరించి పోరాడుటకు గాంధి మహాత్ముడు నాయకత్వము వహించెను ఆనాడు ఏ సంకల్పంతో పోరాడినామో, దేనికి, నేటి మన సంకల్పానికి వ్యత్యాసంలేదు నేడు దేశాన్ని ఆవరించియున్న నిర్లక్ష్య తత్వమును, అధికార కాంక్షను ఎదిరించి మనము పోరాడవలసి యున్నది ఈ ప్రతి పక్షములో చేరవారికి ఏ విధమైన ఆశలను నేను కల్పించలేను 1920 లో మీరు ఏ విధమైన త్యాగాలు చేశారో, యిప్పుడుకూడా అలాంటి త్యాగాలుచేసి యీ పార్టీలో చేరడానికి సిద్ధం కావాలి కాంగ్రెసు ప్రభుత్వ వర్గమునకు ప్రతిపక్షముగా యీ కొత్తపార్టీని నేను ఏర్పాటు చేయుచున్నప్పటికీ, పండిత జవహర్‌లాలు నెహ్రూగారితో నాకు గల భావనుబట్టి ఎట్టి భంగమున్నూ ఉండదు నేను ఉపన్యసించినప్పుడల్లా సి ఐ డి పోలీసులు సభలకువచ్చి ఆ ఉపన్యాసములు వ్రాసికొని పోతున్నారు నేను టెలిఫోను మీద ఎవరితోనైనా మాట్లాడుతూఉంటే రహస్య పోలీసులు ఆ టెలిఫోను వార్తలను ఆకర్షించి వింటున్నారు నా కార్యాలయ టెలిఫోనులో మాట్లాడినప్పుడుకూడా యిట్లాగే జరుగుతోంది భర్త కన్నుసుఖాలలో కార్యకూడా పాల్గొన వలెనని నేటి మన ప్రభుత్వ సంకల్పం

కాంగ్రెసు అధ్యక్షుడవని అనేది చాలా గొప్పగౌరవపదవి కాని కాంగ్రెసు సిద్ధాంతములను కూడా ప్రభుత్వ వర్గము భగ్నంచేస్తూ ఉన్నందువల్ల నే నేను కాంగ్రెసు అధ్యక్షుడవటికి రాజీనామా యిచ్చాను నాకు ఏవిధమైన కాంక్షలులేవు. మనం ప్రజలకు సేవ చేయడమే నా కోరిక నేటి కాంగ్రెసు ప్రభుత్వంకంటే మనకటి విదేశీ ప్రభుత్వమే చాలాబాగుండేది అనేమాటలు కొందరు అనేశం పట్టలేక అంటున్నారు కాని అటువంటి ఆగ్రహావేశపదజాలం మనం వలుకకూడదు

ఈ కొత్తపార్టీకి ఏమిపేరు పెట్టవలెనో చెప్పుపాయంకాలం 5 గంటకు సమావేశంలో నిర్ణయిస్తారు నిర్ణయించేముందు టి ప్రకాశం, పి సి ఘోష్, రఫీ అహమ్మదు కిద్వాయిగార్లు తమ అభిప్రాయములను వెల్లడిస్తారని కృపలానీగారు అన్నారు

కిద్వాయిగారు పాట్నా స్టేషనులో దిగగానే పూలదండలువేసి జనులు జయజయధ్వనులు పల్కిరి

చిత్ర అంజామనీఇస్లామియాలలో జరిగిన బహిరంగసభలో కృపలానీ అధ్యక్షతనుండి ఆరంభమైంది సభకు చేర్చారు రాష్ట్రాలనుంచి కార్యనిర్వాహక ప్రతినిధులు ఇంకా చాలామంది రావాలి పశ్చిమ బెంగాలు నుంచి 100 మంది, కర్నూలు ప్రజా సమాజ్వాదు పార్టీ వారు పి సి ఘోష్‌గారి నాయకత్వమున పాట్నా సభకు వచ్చారి

లక్ష్య ప్రణాళిక

ఈ క్రొత్త పార్టీయొక్క లక్ష్య ప్రణాళిక యీవుభలో యీక్రింది విధంగా నిర్ణయించినట్లు తెలుస్తుంది దేశంలోని పరిపాలక వర్గము ప్రజలపై అధికార దుర్వినియోగం చేయడం మానివేసి

(2-వ పేజీ చూడండి)

కొరియాలో అమెరికా ప్రమేయానికి ఎచిసన్ ప్రతిపాదనలే కారణం

రక్షణ శాఖ మాజీ కార్యదర్శి జాన్సన్ ఆరోపణ

వాషింగ్టన్, జూన్ 14 "విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ప్రతిపాదనపై కొరియాలో పోరాడడానికి అమెరికా మొదట నిశ్చయించిన"దని మాజీ రక్షణశాఖ మంత్రి లూయీజాన్సన్ నేడు ప్రకటించారు ఈ విషయంలో జనరల్ మెకార్థర్‌తో సంప్రతింపులు జరుగలేదనికూడా ఆయన చెప్పారు

క్రిందటి ఏడాది జూన్ నెలలో కొరియా యుద్ధం ప్రారంభమైన సమయంలో లూయీ జాన్సన్ అమెరికా రక్షణ శాఖామంత్రిగా ఉన్నారు సెప్టెంబరు నెలలో జాన్సన్ ఫ్రాన్సులో జనరల్ జార్జి మార్షల్‌ను రక్షణ శాఖామంత్రిగా అధ్యక్షుడు ట్రూమన్ నియమించారు

జనరల్ మెకార్థర్ బర్తరఫ్‌పై విచారణ జరుపుతున్న సెనేట్ సంయుక్త సమావేశంలో తన జ్ఞాపకాలనుబట్టి లూయీ జాన్సన్ ఇంకా ఇలా చెప్పారు:- "కొరియా యుద్ధం ప్రారంభమైన సమయంలో దూర ప్రాచ్యంలోని అమెరికన్ సైన్యాలు పోరాటంలో పాల్గొనే స్థితిలో లేవు పరిగా యుద్ధం ప్రారంభం కావడానికి ముందు నేను, జనరల్ బ్రాడ్లీ టోకియోకు వెళ్ళి, మెకార్థర్‌తో సంభాషణలు జరిపాము మేము వాషింగ్టన్ తిరిగి చేరుకున్నది జూన్ 25వ ఉత్తర కొరియనులు దాడిజరిపారు కమ్యూనిస్టులు దాడి జరపడానికి ఉద్యుక్తులౌతున్నారన్న సంగతి మాకు తెలియదు

"కొరియా వ్యవహారం విదేశాంగ శాఖకు సంబంధించినది అనంతరం ఆప్రాంతంలో మనకున్న కార్యాతిల దృష్ట్యా కొరియాకు ఏయే సైన్యాలు పంపవలసినది జనరల్ మెకార్థర్ సూచించాడు సైన్యాధిపతుల వర్గంవారి ఆమోదంపై ఆయా సైన్యాలను అక్కడికి పంపడం జరిగినది

"మేము దూరప్రాచ్యం దర్శించిన సమయంలో కొరియాలో పోరాటం సంభవించే పరిస్థితి నెలకొన్నట్లు మాతో ఎవరు చెప్పలేదు"

ఓవర్సీర్ల తరగతి
ప్యాసయినను కాకపోయినను ఎస్ ఎస్ ఎల్ సి అభ్యర్థులందరు తీసుకొనుటకు ఓపరల్ గానాని పోస్టుద్వారాగాని చదవవచ్చును స్పెషల్ మాథమాటిక్సు అవసరం లేదు
1952 ఏప్రిలులో జరుగు మద్రాసు గవర్నమెంటు పరీక్షకు విద్యార్థులు తర్ఫీదు చేయబడుదురు పరీక్షలో ప్యాసయినవారు, గవర్నమెంటులో ఓవర్సీరుగా గాని డ్రాఫ్ట్సుమన్‌గా గాని నియమింపబడుటకు అర్హులగుదురు నెలకు రు 70/ల తీతము రు 24/-లు డియర్ నెస్ అలవెన్సుతో నెలకు రు 230/-ల వరకు యివ్వబడును తగిన ఉద్యోగములను సంపాదించుటకు ఈ స్కూలువారు విద్యార్థులకు సహాయము నొందజేయుదురు పోస్టుద్వారా నేర్చుకొనువిద్యార్థులకు గూడా ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును హాస్టలు వసతికలదు
ఇంజనీరింగ్ విద్య
ఏ ఎం ఐ ఇ (ఇండియా) పరీక్షకు చదవండి ఇది బి ఇ తో సమానమైనది. కోర్సు M P C యింటర్ మీడియేట్లకు మూడు సంవత్సరములును, ఎలిమెంటరీ మాథమాటిక్సులో భాగ మాస్టర్లు పచ్చిన ఎస్ ఎస్ ఎల్ సీలకు నాలుగుసంవత్సరములును వుండును
ఓవర్సీర్స్ కోర్సుకు ఒకరూపాయయున్ను ఏ ఎం ఐ ఇ కోర్సుకు రెండు రూపాయలున్ను చెల్లించినవారికి ప్రాస్పెక్టస్, దరఖాస్తుఫారం పంపబడును
వివరములకు: ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి, 97, స్వామిపాయర్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు 2.

'శత్రుపక్షాలను తృప్తిపరిచే నేటి అమెరికా విధానం అనర్థదాయకం'

ట్రూమన్ ప్రభుత్వంపై జనరల్ మెకార్థర్ విమర్శ

ఆస్టిన్ (టెక్సాస్), జూన్ 18 అమెరికా ప్రభుత్వం కొరియా యుద్ధంలో శత్రు సంతృప్తి విధానాన్ని అనుసరిస్తున్నదని జనరల్ మెకార్థర్ నేడిక్కడ ఆరోపించాడు

"రాజకీయరంగంలో ప్రతికూలతను సంతృప్తిపరచ ప్రయత్నించటంవల్ల మనం యుద్ధానికి అంకురార్పణ జరుపుకుంటున్న చరిత్ర నిరూపించినది కాని అంతకన్నా ప్రమాదకరమైనటువంటి దానిని - యుద్ధరంగంలో శత్రు సంతృప్తి విధానాన్ని— అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్నది మనం పోరాటానికి సిద్ధపడలేదన్న కారణంచెప్పి మన రక్షణాధికారులు అవిధంగా ప్రవర్తిస్తున్నారు కాని మనం సిద్ధంగా లేకపోలేదు ఎవరు దాడిచేసినా ఓడించగలశక్తి మనకు ఉన్నది" అని టెక్సాస్ రాష్ట్ర శాసన సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించాడు

38వ అక్షాంశరేఖ హద్దుగా శాంతి వనికిరాదు

వాషింగ్టన్, జూన్ 14: "కొరియాలో 38వ అక్షాంశరేఖ హద్దుగా రాజీ చేసుకొనడం కన్నా యుద్ధ పరిస్థితిలో ప్రతిష్టంభన ఏర్పడటమే మంచిది" అని రిపబ్లికన్ ప్రముఖుడు సెనెటర్ టాఫ్ నేడిక్కడ ప్రకటించాడు.

అమ్మకము

ఇంగ్లీషు తయారీ, శానిటరీ సామానులు అనగా వాష్ బేసినులు, క్లోసెట్లు, లేబరేటరీ సింకులు, నీలపుళోళు రంగులలోను గ్లేజ్ వాల్ టైల్సు అమ్మబడును

వివరములకు పో బా 1849, మద్రాసు

సినీమాలు అద్దెకు

1 శ్రీ సోమరాజు టాకీస్, నర్సీపట్నం
2 శ్రీ సోమరాజు టాకీస్, తుని
3 శ్రీ సోమరాజు టాకీస్, విశాఖపురం
4 శ్రీ సోమరాజుటాకీస్, పెద్దాపురం

పై చాలును పెర్మనెంటు సినీమాలు అద్దెకు యివ్వబడును

ప్రొప్రయిటర్
శ్రీ సోమరాజు టాకీస్,
పెద్దాపురం, తూర్పుగోదావరిజిల్లా

సదరన్ రైల్వే

ద్వితీయరకపు జనరల్ మేనేజర్, సదరన్ రైల్వే, తిరుచునాపల్లి అడ్రసుకు వ్రాయబడుచున్న ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు యిటీవలనుండి జనరల్ మేనేజరు, సదరన్ రైల్వే, మద్రాసు అడ్రసుకు పంపబడెను

జనరల్ మేనేజరు, మైసూరుకు ఉద్దేశించిన ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు 1-7-1951 నుండి జనరల్ మేనేజరు, సదరన్ రైల్వే, మద్రాసు అడ్రసుకు పంపబడెను

సదరన్ రైల్వే

గుర్రం, పశువులు, కుక్కల వ్రాయని టికెట్టు పోయినది

సత్యనారాయణపురం స్టేషనుకు సప్లయి చేయబడిన 02849 నంబరు గుర్రం, పశువులు, కుక్కలకు సంబంధించిన టికెట్టు పుస్తకములోనుండి 50 నంబరు ఫోలియోకాయితము వ్రాయని టికెట్టు ఓడరు భాగము కనబడకుండుటచేతనే తెలియపరచబడినది

కాబట్టి 50/02849 నంబరుగల గుర్రం, పశువులు, కుక్కల టికెట్టు తుదియందు అంగీకరించి గూడదని ప్రజలకు హెచ్చరిక చేయబడినది

చీఫ్ కమర్షియల్ మేనేజరు

సదరన్ రైల్వే

తిరుచునాపల్లిలో చీఫ్ ట్రాఫిక్ మేనేజరు ఉద్యోగము 4-6-1951 నుండి రద్దు చేయబడింది తిరుచునాపల్లిలోని చీఫ్ ట్రాఫిక్ మేనేజరుకు సంబంధించిన అపరేటింగ్, కమర్షియల్ పనులు తరువాత మద్రాసులోని చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంటు, చీఫ్ కమర్షియల్ మేనేజరు గార్లచే తీసుకొనబడినవి ప్రయాణీకుల చార్జీలు, పరుపులరేట్లు, కన్సెషన్లు, ప్రజలనుండి కమూలు తీసిన ఎక్సెస్ చార్జీలను వాపసుచేయుట, పరుపులు పోయినవాగాని పాడైపోయినవాగాని అందువల్ల యేర్పడు క్లెయిములు పరిహారము చెల్లించుట, స్టేషన్లవద్ద కాటరింగు, కండింగు మొదలైన విషయములు చీఫ్ కమర్షియల్ మేనేజరుగారిచే నిర్వహింపబడును

బాగేజ్ సప్లయి, డిమాండు, అర్డినరీ బండ్లు నడిపించుట, స్పెషల్, రిజర్వుడు స్థలములేర్పాటుచేయుట, స్టేషన్లు, పబ్లిక్‌లింగు, రిఫ్రెషింగు రూముల మెయింటెనెన్సు, బళ్ళశాఖపోళల చేళల మార్పు, మున్నగు విషయములు చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంటు గారిచే నిర్వహింపబడును

ప్రస్తుతమునకు, వనకటి ఎస్ ఐ రైల్వేకు సంబంధించిన ఉత్తరములు యితర రిఫరెన్సులు అన్నియు తిరుచునాపల్లి, సదరన్ రైల్వే డిప్యూటీ కమర్షియల్ మేనేజరుకు గాని డిప్యూటీ అపరేటింగ్ సూపరింటెండెంటుకుగాని వ్రాయబడెను

నోటీసు

అనంతపురం సబార్డినేట్ జడ్జికోర్టులో

Between

పిటీషనరు: అల్లాబక్షు కుమారుడు మొహమ్మద్ హుస్సేన్

and

1 అల్లాబక్షు మీరాసాహెబ్, 2 అల్లాబక్షు గౌస్ మొహిద్దీన్ సాహెబ్, 3 అల్లాబక్షు అహ్మద్, 4 అల్లాబక్షు గౌసూ, 5 అల్లాబక్షు అబ్దుల్ రహీం సాహెబ్, 6 అల్లాబక్షు అబుల్ ఖాదర్ సాహెబ్, 7 అఫీమ్ బీ, రిటైరుడు, ఆనంతపురం, 8 బై గౌస్ మొహిద్దీన్ సాహెబ్, 9 కాకర్ల పెద్దరంగప్ప, 10 మార్వాడి కనకసింగ్ హిందూజీ, 11 ఎం అబ్దుల్ సత్తార్, 12 పోలీయాలీ, 13 వర్జయపల్లి హుస్సేన్ సాహెబ్, 14 కే పెద్దకెంకటసుబ్బయ్య, 15 కంగటూరు చిన్నరపద్దెడ్డి, 16 గుత్తి మీరాసాహెబ్ సాహెబ్, 17 ముల్లా మహమ్మద్ గౌస్ సాహెబ్, 18 హుసేన్ బాజా సాహెబ్, 19 పోజ పీరాసాహెబ్, 20 కాకాపురం బీ బా సాహెబ్, 21 అల్లాబక్షు కడప అబ్దుల్ ఖాదర్, 22 అచ్చుపట్ల హుసేన్ సాహెబ్, 23 టి కాదప్ప, 24 రెడ్డి సుబ్బారావు సాహెబ్, 25 జనపరి పెద్ద గోవిందప్ప, 26 మూల లక్ష్మీనారాయణ, 27 భలీమూలీ, 28 కాయ జడ్జీలు.

పై పిటీషను ఫైనల్ డిక్రీకి నిర్ణయింపబడి మీకు నోటీసుయగాను 22-6-51 తేదీకి వాయిదా వేయబడినది మీకు ఆక్షేపణ యున్నయెడల 22-6-51 తేదీన కోర్టు యెదుట హాజరు కావలెను లేనిచో మీ పక్షమున తీర్మానింపబడును

ఆర్ కృష్ణశాస్త్రి,
క్లర్కు, అనంతపురం, 5-6-51

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి
1951 సం॥ జూన్ 16 శనివారం
శు॥ ఏకాదశి ప 8 కు ద్వాదశి తె 5-11 వ్వా
సూ 7 41 వర్జ్యం రా 12 42 తె 2 -10 కు
శు॥ త్రయోదశి జూన్ 17 ఆదివారం
ఆ॥ త్రయోదశి రా 1-47 విజా సా 5-18 వర్జ్యం లా 8 50 ల 10-15 కు

ఆంధ్రపత్రిక

ఒకరోజుమాత్రమే ప్రచురించిన పత్రికగా ఉత్కృష్టమగు తన మనంబున కగి పా పొందుటకు తనవేదుకుతనికి పరాయణము పరమదుర్మతపరమం కెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి
శని వారం

దిగుమతి విధానం

విదేశములతో భారతదేశమునకు గల ద్రవ్యలావాదేవీల అనుకూల, అననుకూల స్థితినిబట్టి ఎగుమతి, దిగుమతి విధానములను నిర్ణయింపవలసి యుండును 1949 వ సంవత్సరము సెప్టెంబరు మాసములో భారత ప్రభుత్వము రూపాయి మారకపు విలువను మార్చినపుడు ఈ ద్రవ్యలావాదేవీల స్థితి భారతదేశమునకు పూర్తిగ అననుకూలముగ నుండెను ఎగుమతులుతగ్గియుండెను దిగుమతులు పెరుగుచుండెను అందువలన ఇతరదేశములు భారతదేశమునకు చెల్లింపవలసిన మొత్తము కంటె, భారతదేశము ఇతరదేశములకు ఇవ్వవలసిన మొత్తము అధికమయ్యెను 1949 సెప్టెంబరులో ద్రవ్యమారకపు ప్రమాణమును మార్చుకొనిన దేశములన్నియు ఇదే స్థితియందుండెను ఇట్టి అననుకూల స్థితిని, అననుకూలముగ మార్చుకొనుటకు ఎగుమతులను హెచ్చించి దిగుమతులను తగ్గించుకొనవలసి యుండును భారతప్రభుత్వము ఆ విధానమునే అనుసరించెను 1950 సెప్టెంబరునాటికి ద్రవ్యలావాదేవీల స్థితి అనుకూలముగ మార్పు పొందెను

కాని, దేశములో పరిస్థితులు మాత్రము విపరీతించినవి ప్రజలకొనుగోలుశక్తి తగ్గెను తమవద్దనున్న ద్రవ్యము విలువ యథాప్రకారముగనె వున్నందున, ఎక్కువధనము చెల్లించి దిగుమతిచేసుకొనిన వస్తువులను కొనలేకుండిరి రూపాయి మారకపువిలువ తగ్గుటవలన ఎగుమతులు పెరిగినవి అయితే భారతదేశము దిగుమతిచేసుకొను వస్తువుల ధరలు విపరీతముగ పెరిగిపోయెను ఈ పరిస్థితిని చక్కబెట్టుటకు ప్రభుత్వము తిరిగి రూపాయి మారకపు విలువను మార్చలేదు, కనుక దిగుమతులను ఎక్కువచేసి తద్వారా విక్రయధరలను కొంతవరకు తగ్గించుటకు ప్రయత్నించెను ఆ విధముగ దిగుమతి విధానమును సవరించుట వలన పరిస్థితికొంతవరకు అభివృద్ధి కాంచెను అట్టిఅభివృద్ధి నిలకడగ యుండునట్లు చేయుటకు ప్రభుత్వము ఎప్పటికప్పుడు విదేశీ విక్రయశాలలందిలి స్థితిగతులను గమనించి మార్చుకొనుచుండ వలెను

దిగుమతులైసెన్సులను కుంజారు చేయుటలో ప్రభుత్వము వస్తువుల మొత్తమును గాక కిమ్మతును పరిగణించుటవలన, అట్టిధరలు నిలకడగ యుండిక పోవుటవలన లైసెన్సులను మార్చుట యవసరమగుచున్నది ధరలవలెనె వరుకుసప్లైస్థితికూడ అస్థిరముగ నున్నందున దిగుమతిలైసెన్సుల కాలపరిమితిని కూడ ఎప్పటికప్పుడు హెచ్చింపవలసి వచ్చుచున్నది

మొన్నటి దినము భారతప్రభుత్వము ప్రకటించిన దిగుమతి విధానము వస్తువుల సప్లయిస్థితిలో మార్పును కల్గించదుగాని దిగుమతి సౌకర్యములను ఎక్కువ చేయకల్గెను రూపాయిమారకపు విలువనుమార్పు చేయు విషయమై ఇతరదేశముల అభిప్రాయములను తెలుసుకొనిన మీదటగాని భారతప్రభుత్వము ఒక నిర్ణయమునకు రాజాలకుండెను రూపాయిమారకపు విలువ విషయమున నిర్ణయముజరిగిన అనంతరము గాని దిగుమతి విధానమును ప్రకటించుట సాధ్యముగాదు రూపాయి మారకపు విలువను మార్చుచేయుట సాధ్యముగాదని తీర్మానించుకొనిన వెంటనే ప్రభుత్వము ఈ దిగుమతి విధానమును ప్రకటించెను ప్రపంచ రాజ్యము లన్నియు చేరి వస్తువుల ధరలనునిర్ణయించి ఆ ప్రకారము వర్తకపు ఒడంబడికలను చేసుకొనిన గాని ఈ అనిర్ణయపరిస్థితి తొలగదు

ప్రపంచవ్యాప్త వస్తుధరల కంట్రోలును అమలు జరుపుటకు లోగడ ప్రయత్నములు జరిగెను అమెరికాప్రభుత్వము ఒకస్థితిలో ఇట్టి ధరల కంట్రోలుకు సుముఖముగ కూడ నుండెను కాని ఆ ధరల కంట్రోలు ఆలోచనకార్యరూపమును దాల్చలేదు ప్రస్తుతము వార్తాపత్రికల శాగితముధరల విపరీతపెరుగుదలను గమనించిన యిట్టిప్రయత్నము ఎంతఅవసరమో స్పష్టమగును అంతర్జాతీయ గోధుమబడబడిక వలె గాక, ప్రతిదేశమునందును ఉత్పత్తి, విక్రయధరలను నిర్ణయించి, అంతర్జాతీయధరను ఏర్పరచిన ప్రతిదేశమూ ఖచ్చితమైన దిగుమతివిధానమును అనుసరింప వీలగును

ఎన్నికల్లో కాంగ్రెసు విజయం నిశ్చయం

కలకత్తా సభలో కళావెంకట్రావు ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 14 పశ్చిమబెంగాలు కాంగ్రెసు అధ్యక్షుడు అతుల్య ఘోషుగారి అధ్యక్షతను పశ్చిమబెంగాలు సబుకమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లాకాంగ్రెసు సంఘముల వాయకులు సమావేశమైన సభలో అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కళా వెంకట్రావుగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు

కాంగ్రెసులోనుండి తిరిగిపోయి వేరు పార్టీలలో సమావేశము చున్నటువంటి వారు భిన్నదేశ సంస్థానులుగాని, దేశరక్షణగాని కాదు దేశంలో ఉన్న యితర కాంగ్రెసువాదులందరూ ఎటువంటి మానవమాత్రులో, వారు కూడా అటువంటివారే కాంగ్రెసులోనుండి కొందరు విడిపోయి, రాజీనామాలను ఇచ్చుచున్నారనే కారణము చేత నిరుత్సాహపడవలసిన పనిలేదు కాంగ్రెసు సలహాసంస్థ నేడు పర్వతమువంటిదానితో పోల్చి చూస్తే యీ రాజీనామాలన్నియు ఒక శెలువువంటివి కాంగ్రెసులో అవినీతి అమితంగా ప్రబలియున్నదనే మాట నేటలకు అతిశయోక్తి అక్కడక్కడ చెదురుగా కొంతమంది నిజాయితీపరులు అవినీతి ప్రభవ ఉన్నమాట నిజమే కాని యితరపార్టీలకన్నా అధికముగా కాంగ్రెసువాదులు కందిరీగ అంటగట్టుట న్యాయమని కాదు

నేడు పార్టీలో సమావేశమవుతున్నవారిలో నూటికి 80 వంతుమంది కాలు ఆశించి ప్రజలకు చేసిన ప్రభుత్వ పదవులను గాని, కాంగ్రెసు కమిటీలలో అధికార పదవులనుగాని పొందలేక ఆశాభంగము పొందినటువంటివారే కాంగ్రెసు వాదులందరూ ఎక్కడ కావడము వేది ఇక రుద్రభూమిలోనే అని ఆచార్య కృపలానీగారు అన్నారు అయితే, అట్టి పరిస్థితికి కారకులెవరు? నేడు కాంగ్రెసుయెడల విముఖులైనవారు చాలా పరుషమైన భాషను కాంగ్రెసు సంస్థపై, కాంగ్రెసు వాదులపై ప్రయోగిస్తున్నారు కాని, కాంగ్రెసు నే ఆశ్రయించుకొని యున్న కాంగ్రెసువాదులు ఇటువంటి పరుష వాక్యములను పల్కుట లేదు కాంగ్రెసులో అయికమత్యం చెడకుండా ఉండేటందుకు ప్రబలప్రయత్నము చేస్తున్నారు కాంగ్రెసు సిద్ధాంతములయందు కృపలానీ ప్రభృతులకు నమ్మకం ఉన్నది అయినప్పటికీ కాంగ్రెసు నుంచి తిరిగిపోయి పోటీగా మరొక పార్టీని ఏర్పాటు చేయడం కోదనీయం ఇట్టి పరిణామాలవల్ల కుమము నిలుకొనుటకు వీలుపడకపోవడము అనేక భాగ్యకరమైన ప్రజాస్వామ్యమను కాంగ్రెసుకు పక్కుకొనియున్నది కాబట్టి ఎన్నికలయందు రాష్ట్ర రాజధానియందు కాంగ్రెసు పక్షస్థానమందు కాంగ్రెసు పక్షస్థానములను నూటికి 12 వంతు కంటె ఎక్కువ కుమము పోగొట్టుకొనము అని నేను నిశ్చయంగా చెప్పగలను కేంద్ర శాసనసభలో అనగా ఇండియా పార్లమెంటులో కాంగ్రెసు పక్షస్థానములను నేనిని పోగొట్టుకొనము కాబట్టి మిగిలినపార్టీసంస్థలకు ప్రజాభిమానంపొందుటకు కలలో ఊహించుటకూడనిది అగ్ని పరీక్షగా నుండగలదు

బ్రిటన్‌కు శ్రీ విఠల్‌బాబు ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 14 బ్రిటన్‌లో పార్లమెంటరీ పార్టీకార్యదర్శి శ్రీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకార్యదర్శి శ్రీ విఠల్‌బాబుగారు పార్టీకార్యక్రమదర్శి శ్రీ పెరూఖాగారు పంపుగూన్నారు శ్రీ విఠల్‌బాబుగారు బ్రిటన్‌లో రెండు నెలలు వుంటారు

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

విమర్శలకు ప్రభుత్వసమాధానం

న్యూఢిల్లీ, జూన్ 14 "ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని హెచ్చింపుతూ ఇటీవల చేయబడిన ఉత్తరువు గ్రెయిన్ పాపు సౌకర్యంగల రైల్వే ఉద్యోగులకు వర్తించకపోవడం భారత ప్రభుత్వం మినహాయించినది రైల్వే ఉద్యోగులలో అధిక సంఖ్యాకులకూ, అల్ప సంఖ్యాకులకు గల వ్యత్యాసాన్ని తొలగించటానికి తాపని చేయబడినది" అని రైల్వే బోర్డు నేడు చేసిన ఒక ప్రకటన తెలియజేస్తున్నది

కరువు భత్యం హెచ్చింపు సౌకర్యం నుంచి 8 లక్షల మంది కార్మికులు మినహాయించబడ్డారని వచ్చిన విమర్శలకు జవాబిస్తూ ఆ ప్రకటన ఈ విధంగా వివరిస్తున్నది

"ప్రభుత్వోద్యోగులలో రైల్వే ఉద్యోగులనూ, ఇతరశాఖల ఉద్యోగులనూ ఒకేపద్ధతిలో చూడజాలరని పేర్కొనుచే చేసిన విశ్వాసాలను భారతప్రభుత్వం అనుసరిస్తున్నది గ్రెయిన్‌పాపు సౌకర్యాలను తీసుకుంటున్న రైల్వే ఉద్యోగులకు, గ్రెయిన్‌పాపు సౌకర్యాలను వదులుకుని పేకమిషన్ చెప్పినంత కరువుభత్యాన్ని రొక్కరూపకంగా తీసుకొనుటకూ, లేక గ్రెయిన్‌పాపు సౌకర్యాలను ఉపయోగించుకొని రొక్కరూపకమయిన భత్యాన్ని తగ్గించుకోవలసినదిగా ప్రభుత్వం కోరినది రైల్వే ఉద్యోగుల్లో మూడింట రెండు వంతులు రొక్కరూపమయిన భత్యాన్ని తీసుకుంటున్నారు మూడు లక్షలమంది గ్రెయిన్ పాపుల సౌకర్యాలను మినహాయించుకొన్నారు ఈ సౌకర్యాల ధర ఎంత వుంటుందో ఇంకా అంచనా వేయబడలేదు కనుక ఈ హెచ్చింపును వారికి అమలు జరపటం లేదు"

ప్రభుత్వం దిగుమతి విధానం సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 14 1951 జూలై-డిసెంబరు నెలల వ్యవధిలో తమ దిగుమతి విధానాన్ని మరి కొంత సడలిస్తూ భారత ప్రభుత్వం నేడు నేడొక ప్రకటన చేసారు

ఆరవది మొదలు జూన్ వరకు అమలులో వుంటేటట్లు జారీచేసిన లైసెన్సుల వివరము రెట్టింపు చేయడమేగాక, ప్రభుత్వం కాటి జీవితాన్ని మరో ఆరునెలల పాటు పొడిగించినదనుగూడా పొడిగించింది.

ఇది కాక ప్రభుత్వం కొన్ని కొన్ని వస్తువుల విషయంలో ప్రస్తుతమంటరీ లైసెన్సులు గూడా జారీ చేయకలదని ప్రకటించింది ఆ వస్తువులు దేశంలో అనవసరంగా కొనబడి వుండటం, వాటి ధరలు పెరగడం, ఈ నిర్ణయానికి కారణంగా ప్రభుత్వం ఈ ప్రకటనలో పేర్కొన్నది

ఈ విధంగా ప్రస్తుతమంటరీ లైసెన్సులు జారీచేయబడే వస్తువులలో పేర్కొనబడినవి ఇవి మందులు, విద్యుచ్ఛక్తి, సైకిళ్లు, టైర్లు, టైర్లు, వైద్యపరికరాలు, పొగాకు, ఫోటోగ్రాఫిక్ ఫిల్మింగు, కాగితం, కాలుకాలు, ఔషధద్రవ్యములు, ఎలక్ట్రిక్ పరికరాలు, వున్ని, పిప్పాలలో నిలవచేసిన పళ్లు మొదలైనవి

